## జగ్గంపేట ఎస్సైను కలిసిన తోపుడుబండ్ల సంఘం

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 20:** జగ్గంపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన టి.రఘునాథరావును మంగళవారం జగ్గంపేట శ్రీ రావులమ్మ తోపుడుబండ్ల చిన వర్తకుల సంక్షేమ సంఘం సభ్యులు కలిశారు. ప్రెసిడెంట్ వానశెట్టి తాతాజీ, కార్యదర్శి బొడ్డుకొండ వెంకటరమణ, వైస్ ప్రెసిడెంట్ దాకే రమణ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఎస్ ఐ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై వారితో మాట్లాడుతూ ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా పోలీసువారికి సహకరిస్తూ వ్యాపారాలు సాగించాలని సూచించారు.



పెన్ పవర్
9 YEAR ANNIVERSARY
ఉభయ గోదావరి
కాకినాడ - డా॥ అంబేద్కర్ కోనసీమ - తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి - ఏలూరు

## ఎస్సీ, ఎస్టి వర్గీకరణకు వ్యతిరేకంగా
# మాలలంతా ఐక్యతను చాటి చెప్పాలి: వీరస్వామి, భీమారావు

● భారత్ బంద్ విజయవంతం చేయండి

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు-20:** భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేకంగా మాలలంతా తమ ఐక్యతను చాటి చెప్పాల్సిన సమయం మాల మహానాడు పోడూరు మండల అధ్యక్షుడు కొర్రపాటి వీరస్వామి, గౌరవ అధ్యక్షుడు బుడితి భీమారావు మాల సోదరులకు పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాల మహానాడు మండల కార్యదర్శి గొట్టుముక్కల ఏసురత్నం కవిటం మాజీ సర్పంచి తరపట్ల మోహన్ రావు తదితరులు మాట్లాడుతూ నేడు జరిగే భారత్ బంద్ ను . విజయవంతం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ ను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గాలు, వివిధ బహుజన సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం భారత్ బంద్ కు పిలుపు నిచ్చాయన్నారు. ఇందులో భాగంగా మాలమహానాడు, ఎస్సి ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21న ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నిరసన బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు స్థానిక పంచాయతీ వద్ద అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం భారత్ బంద్ కు సంఘీబావం తెలిపారు. అన్ని విద్యా సంస్థలు, రవాణా సంస్థలు, ప్రభుత్వ ఆఫీసులు, వర్తక, వ్యాపారస్తులు, కాఫీ హొటల్స్, భోజన హొటల్స్, చిరు వ్యాపా రులు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు, రేపు జరగబోయే భారత్ బంద్ ప్రతి ఒక్కరూ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు.



## పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు అందించాలి: కలెక్టర్

### పరిశ్రమలు, ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ ప్రత్యేక సమావేశం



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -20:** పారిశ్రామిక అభివృద్ధికి, మెరుగైన పారిశ్రామిక విధానం ప్రభుత్వం అమలు చేసేందుకు పారిశ్రామికవేత్తలు తమ సూచనలు, సలహాలు అందించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో కలెక్టర్ నాగరాణి అధ్యక్షతన పరిశ్రమల, ఎగుమతుల ప్రోత్సాహక అభివృద్ధి కమిటీ ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానం 2024-29 ప్రకటించనున్నదని, జిల్లాలో పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశానికి హాజరైన పారిశ్రామికవేత్తలు తమ సూచనలు, సలహాలు పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేయాలని కోరారు. ఇబ్బందులను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. తద్వారా మెరుగైన పారిశ్రామిక విధానం ప్రభుత్వం అమలు చేయుటకు వీలవుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, పరిశ్రమల స్థాపనకు అవకాశాన్ని పెంచడంతో పాటు, ఇబ్బందులను తొలగించేందుకు కృషి చేస్తామన్నారు. పరిశ్రమల స్థాపనకు వచ్చే ధరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధిలో సింగిల్ విండో పద్ధతిలో ఆమోదిస్తామని ప్రకటించారు. భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తమను సంప్రదించాలని పారిశ్రామిక వేత్తలకు సూచించారు. పరిశ్రమల స్థాపనకోసం ఎపిఐఐసికి కేటాయించిన స్థలాలను అభివృద్ధిచేసి, వీలైనంత వేగంగా పారిశ్రామిక వేత్తలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు బ్యాంకులు సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. కొత్త దరఖాస్తులకు వీలైనంత వేగంగా అనుమతించాలని, ఇప్పటికే అనుమతించిన వాటిని త్వరగా ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆక్వా కల్చర్, టెక్స్ టైల్ ఉత్పత్తుల ప్రతినిధులు, ఎమ్మెస్ ఎం ఈ పరిశ్రమల సంఘాల ప్రతినిధులు పాల్గొని పారిశ్రామికంగా తమ ఎదుర్కొంటున్న సమస్యలు ఉత్తమ పారిశ్రామిక విధానం అమలుకు సూచనలు, సలహాలు తెలియజేశారు.

**విద్యుత్ ముఖ్యమైనది..**

ముఖ్యంగా ఏ పరిశ్రమ కైనా విద్యుత్తు ప్రాముఖ్యమైనదనీ, పరిశ్రమల మనుగడకు విద్యుత్తు రాయితీలు, ప్రోత్సాహకాలు, విద్యుత్ టారిఫ్ ఎంతో కీలకమని, ప్రస్తుత విద్యుత్ టారిఫ్, ట్రూ అప్ చార్జీలు చాలా ఎక్కువగా ఉన్నందున తగ్గించవలసిన అవసరం ఉందని సూచించారు., ప్రస్తుతం అమల్లో ఉన్న పరిశ్రమలకు విద్యుత్ ఇన్సెంటివ్స్ బకాయిలు పేరుకుపోయాయని, వెంటనే పరిశ్రమలకు పెండింగ్ ఉన్న ఇన్సెంటివ్స్ చెల్లించాలని, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రం (ఎన్ఓసి) చార్జీలు నాలుగు రెట్లు పెంచారని, జీఎస్టీ తగ్గింపు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలకు సంబంధించి రా మెటీరియల్ సబ్సిడీ ఇస్తే బాగుంటుందని సూచించారు.

**స్కిల్ హబ్ ఏర్పాటు చేయాలి..**

స్కిల్ హబ్ ఏర్పాటు చేసి, తద్వారా నైపుణ్యాభివృద్ధికి కృషి చేయడం, పరిశ్రమదారులను నైపుణ్య శిక్షణ పొందిన వారిని ఒకే ప్లాట్ ఫామ్ పైకి తీసుకువచ్చి పారిశ్రామికవేత్తలు క్యాంపస్ ఎంపికలు చేసుకునేలా చూడాలని పలువురు పారిశ్రామికవేత్తలు సూచించారు. ఈఎస్ఐ అమలు చేయాలని, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ యు.మంగపతి రావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ నాగేంద్రప్రసాద్, జగదీష్ మెరైన్స్ ఏపీఐఐసీ కె.బాబ్జి, ఐలా సొసైటీ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి రామకృష్ణ, ఆనంద్ వెల్కమ్ గ్రూప్స్, త్రీ ఎఫ్ ఇండస్ట్రీస్ శ్రీనివాస్, ఏపీ ఎస్ ఎఫ్ సి కె .స్వరూపారావు, డిపిఓ విక్టర్, ఏపీపీసీబీ నజీన్ బేగం, ఏపీ ఈపీడీసీఎల్ పీర్ అహ్మద్ ఖాన్, హ్యాండ్లూమ్స్ రఘునాథ్, జిల్లా కార్మిక శాఖ అధికారి ఏ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం.





**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,ఆగస్టు20:** ఉపాధి హామీ పథకం కింద చేయగల ఆవశ్యక పనులను గుర్తించి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు .

మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఉపాధి హామీ పనులపై వివిధ శాఖల అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. అధికారులు తమ శాఖల్లో ఉపాధి హామీ పనులు కింద చేయడానికి అవకాశం ఉన్న పనుల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద 57 లక్షల పని దినాలను జిల్లాకు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని ఆ లక్ష్యాలను చేరుకునేలా పనులను గుర్తించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మెటీరియల్ ,లేబర్ కాంపోనెంట్ల కింద జిల్లాలో 266 రకాల పనులు ఉపాధి హామీ పథకం కింద చేయొచ్చని.. జిల్లా స్థాయి అధికారులు తమ శాఖల పరిధిలో ఉపాధి హామీ పనుల కింద చేయగలిగిన పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని మండలాలలో ఉపాధి హామీ పథకం కింద ఏ పనులు చేయవచ్చో గుర్తించాలని ఆదేశించారు. ఆగస్టు 23న రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో గ్రామ సభలకు కనీసం 30 శాతం మంది ప్రజలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ సభలలో వేజ్ సీకర్స్ కు ఉపాధి హామీ పథకం కింద వారికి కలిగే హక్కులు ఎన్ టైటిల్మెంట్స్ మీద అవగాహన కల్పించడం, ఉపాధి హామీ పథకం కింద మంజూరు అయిన పనులు, పురోగతిలో ఉన్న పనుల గురించి చెప్పడం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో నూతనంగా ప్రతిపాదించిన పనుల గురించి తెలపడం, సోషల్ ఆడిట్ యొక్క ప్రాముఖ్యత మీద అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఏపీవోలు, ఏపీడీలు ముందుగానే సమావేశమై ప్రస్తుతం జరుగుతున్న జరగబోయే పనుల గురించి ప్రణాళిక రూపొందించుకుని గ్రామసభలలో పనులకు ఆమోదం తీసుకోవాలనన్నారు. మరో రెండు రోజుల్లో కన్వర్జెన్స్ సమావేశం జరుగుతుందని.. ఆ సమావేశానికల్లా సంబంధిత అధికారులు తమ శాఖల్లో ఉపాధి హామీ పనుల కింద పూర్తి చేయగల పనులను గుర్తించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి, డి ఆర్ వో యం వెంకటేశ్వర్లు, పీడీ డ్వామా మధుసూదన్, డిస్టిక్ హార్టికల్చర్ ఆఫీసర్ బివి రమణ, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు ఏపీవోలు ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెంలో విమానాశ్రయం :ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,ఆగస్టు 20:** ఉమ్మడి పశ్చిమ గోదావరికి నడిబొడ్డున ఉన్న తాడేపల్లి గూడెంలో విమానాశ్రయం నిర్మించాలన్న ప్రతిపాదన మళ్లీ తెరపైకి వచ్చిందని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. సీఎం చంద్రబాబు ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే పది విమానాశ్రయాలపై ఆ శాఖా మంత్రి కె.రామ్మో హన్ నాయుడుతో చర్చించామన్నారు. 2014లో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తాడేపల్లిగూడెంలో విమా నాశ్రయాన్ని నిర్మిస్తామని ప్రకటించారు.

తాడేపల్లిగూడెం పరిధిలో తాజాగా అటవీ, రెవెన్యూ భూములు అందుబాటులో ఉన్నాయి. అటవీ భూములు కేటా యించాలంటే అటవీ శాఖకు మూడు రెట్లు రెవెన్యూ భూమి ఇవ్వాలి. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. తాజాగా విమానాశ్రయం ఏర్పా టు చేయాలంటే వెంకట్రామన్నగూడెం వద్ద అటవీ, రెవెన్యూ భూములు అక్కరకు రానున్నాయి. ఇప్పటికే తాడేపల్లిగూడెం నుంచి వెంకట్రామన్నగూడెం వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరించింది. భీమవరం నుంచి తాడేపల్లిగూడెం వరకు జాతీయ రహదారి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధమవుతు న్నాయి. ఇప్పటికే కేంద్రం భీమవరం, తాడేపల్లిగూడెం రహ దారికి జాతీయ హెూదానిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతి పాదనలు వెళ్లాలి. భూసేకరణ నిర్వహించాలి. జాతీయ రహ దారిగా విస్తరిస్తే భీమవరం, తాడేపల్లిగూడెం మధ్య రాకపో కలు మరింతగా విస్తరించనున్నాయి.

తాడేపల్లిగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుంది. భవిష్యత్తులో ఏపీ నిట్ విస్తరణతో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. ప్రముఖులు, విదేశీ విద్యార్థుల రాకపోకలు అధికం కానుంది. వీరందరికీ తాడేపల్లిగూడెంలో విమానా శ్రయం అనువుగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు: కలెక్టర్

**మీ కోసం వినతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -20:** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై అలసత్వం వద్దని, మీకోసం వచ్చే వినతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు సూచించారు. భీమవరం కలెక్టర్ కార్యాలయంలో మీకోసం వినతుల అధికారులతో మంగళవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను అత్యంత అంకితభావంతో పరిష్కరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సూచించారు. ఫిర్యాదు సత్వరం పరిష్కారం జరగాలన్నారు. సమస్యల పరిష్కార వేదికైనా మీకోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు.ఫిర్యాదులను నిర్ణీత గడువులోపుగా పరిష్కరించడంతోపాటు, ఎట్టి పరిస్థితుల్లో రీ ఓపెన్ కాని విధంగా పరిష్కారం జరగాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి డాక్టర్ కె.సి.హెచ్ అప్పారావు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమైన ప్రదేశాలు, ప్రభుత్వ రికార్డ్స్ పై సీసీ కెమెరా లతో నిఘా ఉంచాలి




**జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్.**

**అమలాపురం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,ఆగస్టు 20:**సీసీటీవీ కెమెరాల ద్వారా జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లోని రికార్డు రూములను పర్యవేక్షించే దిశగా కంట్రోల్ రూము ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలు, కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే అంశంపై సంబంధిత అధికారులు, ఎస్ ఎన్ ఆర్ ఈ డేటా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు తో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలలోని(తాసిల్దార్ కార్యాలయాలు) రికార్డు రూములు, సంక్షేమ హాస్టల్లు, ఇసుక రీచ్ లు, ఇసుక నిల్వ కేంద్రాలు, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి అమలాపురం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన ఇంటర్నెట్ విద్యుత్ సదుపాయాలను కల్పించాలన్నారు. ఆగస్టు 23 లోపు సీసీటీవీలో ఏర్పాటుకు సంబంధించిన పూర్తి నివేదికను అందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏడి ఇండస్ట్రీస్ శివరామకృష్ణ, ఎస్ ఎన్ ఆర్ ఈ డేటా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి వి విష్ణు రాజు,కలెక్టరేట్ ఎన్ఐసి సిబ్బంది గౌతమ్, కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల లో హెచ్.ఐ.వి / ఎయిడ్స్ లపై అవగాహన నిమిత్తం రెడ్ రన్ 5కె రన్

- జెండాఊపి ప్రారంభించిన డిఎంహెచ్ఓ





**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 20 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ , తాడేపల్లి , గుంటూరు వారి ఆదేశాల ప్రకారం కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి ఆదేశాలతో డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ ( దిశ ), జిల్లా స్పోర్ట్స్ అథారిటి ఇరువురి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న 17-25 సంవత్సరం గల మధ్య వయస్సు గల విద్యార్థిని / విద్యార్థులకు మారథాన్ 5కె రెడ్ రన్ కార్యక్రమును జిల్లా క్రీడా ప్రాంగణం నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా . జె . నరసింహ నాయక్ , జిల్లా లెప్రసీ , ఎయిడ్స్, టి.బి. శాఖాధికారి , డా . ఆర్ . రమేశ్ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది . ఈ మారథాన్ 5కె రెడ్ రన్ యొక్క ఉద్దేశ్యం విధ్యార్థిని విద్యార్థులలో హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ , ఎస్.టి.ఐ. / ఆర్.టి.ఐ . పట్ల యువత లో పూర్తి అవగాహన కలిపించడానికి ఈ మారథాన్ 5కె రెడ్ రన్ కార్యక్రమమును మంగళవారం ప్రారంభించడం జరిగింది . ఈ మారథాన్ 5 కె రెడ్ రన్ కు సిధార్థ బ్లడ్ బ్యాంకు,వరూట్ టి షర్ట్ లు అందజేశారు .ఈ కార్యక్రమం లో విజేతలు పురుషులలో ప్రధమ బహుమతిని కె.స్వామి .ఎస్.ఆర్.వి.బి.ఎస్.కె.బి. మహారాణి కళాశాల ,పెద్దాపురం , ద్వితీయ బహుమతిని పి . నాని బాబు ఐడియల్ ఆర్ట్స్ ,సైన్స్ కళాశాల , కాకినాడ విజేతలుగా నిలిచారు, స్త్రీలలో ప్రధమ బహుమతి ఎస్ . శిరీష , ద్వితీయ బహుమతి ఎం.వీరవేణి లు ఎ.ఎస్.డి. ప్రభుత్వ డిగ్రీ వుమెన్స్ కళాశాల , జగన్నాధపురం , కాకినాడ విజేతలుగా నిలిచారు . మారథాన్ 5కె రెడ్ రన్ లో గెలుపొందిన వారికి ప్రధమ బహుమతిగా రూ .7000 / - ద్వితీయ బహుమతిగా రూ .4000 / - , ప్రశంస పత్రాన్ని డా . జె . నరసింహ నాయక్ వారు అందజేసారు .ఈ కార్యక్రమం లో జిల్లా స్పోర్ట్స్ అధికారి శ్రీనివాస్ , ఎ.బుజ్జిబాబు , జిల్లా సూపర్వైజర్ , వి.రత్నమణి , మెడికల్ ఆఫీసర్ , ఎ.ఆర్.టి. సిబ్బంది .జిల్లా లెప్రసీ సిబ్బంది .ఐ.సి.టి.సి , డి.ఎస్.ఆర్.సి. సిబ్బంది , షేర్ ఇండియా , ఎల్.డబ్ల్యూఎస్ , ఉమా మనోవికాశ కేంద్రం ( మైగ్రేట్స్ ) ప్రాజెక్ట్ చేంజెస్ టి.ఐ. ప్రాజెక్ట్, డిస్ట్రిక్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ ( దిశ ) సిబ్బంది పాల్గొన్నారు .

## మత్తయిదువుల సామూహిక కుంకుమార్చన...




**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 20.**తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పాత ఊరు స్థానిక ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో మత్తయిదువులకు సామూహిక కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక భక్తులతో అష్టలక్ష్మి వైభవం తదితర నాట్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మంచి వ్యవసాయ పద్ధతులుతో పొలం బడి కార్యక్రమం జిఏపి




**చింతూరు, పెన్ పవర్ 20:**కుమ్మూరు గ్రామం పరిధిలో మామిల్లగూడెం గ్రామ పొలాల్లో ఐటీసీ బంగారు భవిష్యత్తు వారి సహకారంతో సొసైట్ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవరకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ

రైతులు కలుపు మందులను వాడరాదు అని, వెద వరి సాగులో కలుపు నియంత్రణ చాలా ముఖ్యమైన విషయమని వివరిస్తూ మనుషులతో కలుపు తీయించడం వలన వేరే వ్యవస్థ బాగా కదిలి చెడు గాలి బయటకు పోయి, మంచి గాలి వేరు వ్యవస్థకు అంది పీచు వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది పోషకాలను గ్రహించడానికి దోహదపడుతుంది అని అన్నారు. ప్రతి వరి దుబ్బుకు ఎక్కువ పిలకలు వచ్చే అవకాశం ఉందని తద్వారా రైతు ఆర్థికంగా లాభాలు పొందడానికి అవకాశం ఉంటుందని రైతులు పురుగుమందులను పిచికారీ చేసే సమయంలో రక్షణ కోటు విధిగా ధరించాలని ప్రకృతి వ్యవసాయ పై అవగాహన కల్పిస్తూ, చీడ పీడల నియంత్రణలో మెళకువలు గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గణేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్, సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ సురేష్ , వీరబాబు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచం దోమల దినోత్సవం




**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.20:**మండలంలోని రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం డాక్టర్ అనిల్,కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ అనిల్, కుమార్,మాట్లాడుతూ

1897సంవత్సరం ఆగస్టు 20 తేదీన బ్రిటిష్ శేస్త్రావేత డాక్టర్ రోనాల్డ్ రాస్,దోమలు నుండి మనుషులకు మలేరియా వస్తుందని కనుగొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎన్.వి.బి.డి.సి.పి.(నేషనల్ వేక్టర్ బోర్న్ డీజిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ )ద్వారా కిటకా జానీత క్రిమి సంహారిని మందును గృహాలో పిచకారి చేయటం దోమ తెరల వాడడం,గూర్చి అవగాహన చేయటం నీటి నిల్వలు తొలిగించుట,మురికి గుంటలులో లార్వామందు పోయట, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి.అలాగె ఫ్రైడే డ్రైడే వంటి కార్యక్రమాలు చేయటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యమంలో భద్రకాళి,పున్నమ్మ,చంద్రమ్మ,పార్వతి,మంగ శ్రీనివాస్,ఆశలు,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి వీరాభిమానిగా యలకల శ్రీనివాస్



- ఇంటి ప్రహరీ గోడపై టిడిపి గుర్తు

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -20:**పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం పోడూరు మండలం జిన్నూరు నరసరాజునగర్ కు చెందిన టిడిపి వీరాభిమాని, 25 ఏళ్ల సీనియర్ కార్యకర్త, మాజీ ఉప సర్పంచి యలకల శ్రీనివాస్ పార్టీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికల సమయంలోను నాయకులుగా తన ఉనికిని చాటుకునే ప్రస్తుత కాలంలో పార్టీ ప్రతిష్టకు, పార్టీ బలోపేతానికి ఆస్తులను అమ్ముకోవడం, కొన్ని పర్యాయాలు అవమానాలకు గురికావడం వంటివి ఎదురైనా పార్టీ విధివిధానాలకు క్రమశిక్షణకు విధేయులయ్యే ముఖ్యులలో యలకల శ్రీనివాస్ కు పార్టీపై తనకున్న అభిమానం ప్రత్యేకం. అధికారం లేనప్పుడు అధికార పార్టీ నాయకులు కనుసన్నల్లో ప్రభుత్వ పథకాలు సైతం తనకు దక్కవేమోనన్న భయం వీడి టిడిపికి వీరాభిమానినని ఇంటినే పార్టీ కార్యాలయం వలె మార్చుకున్నారు. తన ఇంటి ప్రహరీ గోడ పై తెలుగుదేశం పార్టీ గుర్తు వేయించుకునే పార్టీ పట్ల తన హృదయంలో ఉన్న అభిమానం వ్యక్తం చేశారు. ఇంటి ప్రహరీ గోడ పై ఇల్లు, నాగలి, కార్మిక చక్రంతో కూడిన టిడిపి గుర్తు ఎంతో ప్రత్యేక ఆకర్షణగా ఉంది. శ్రీనివాసు గత పాతికేళ్లుగా టిడిపిలో ఉంటున్నారు. ఆయన భార్య యలకల సుజాత పంచాయతీ మాజీ వార్డు మెంబరు. ప్రస్తుతం ఆమె మండల తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలిగా పదవి నిర్వర్తిస్తున్నారు. శ్రీనివాస్, సుజాత దంపతుల అభిమానాన్ని ఇలా ఇంటి ప్రహరీ గోడ పై పార్టీ గుర్తు వేయించే అభిమానాన్ని చాటు కోవడం పట్ల టిడిపి నేతలు వారిని అభినందిస్తున్నారు. యలకల శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితర ముఖ్య శ్రేణులకు సుపరిచితుడు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మండల టిడిపి అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, డి సి సి బి మాజీ డైరెక్టర్ దేవళ్ళ ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బొక్కా నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీలు పెనుమత్స రామబద్రారాజు, దాసరి రత్నం రాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు జడ్డు సూర్యారావు, పార్టీ జిల్లా నాయకులు భూపతిరాజు సత్యనారాయణ ఎంపీటీసీ భూపతిరాజు సరస్వతి, మాజీ సర్పంచ్ పాలవలస తులసి రావు, దాసరి మిస్సమ్మ, యూత్ నాయకులు గిరి గి గోపాలకృష్ణ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుక్కల సత్యనారాయణ, జిల్లా నాయకులు గుబ్బల శ్రీరామ్, పార్లమెంటరీ జిల్లా తెలుగు యువత కార్యదర్శి సంకు సుబ్రమణ్యం, పంచాయతీ వార్డు సభ్యులు రెడ్డి పుష్పవతి, తారక రామారావు, గండేటి చంద్రశేఖర్ తదితరులు శ్రీనివాస్, సుజాత దంపతులకు ఈ సందర్భంగా అభినందించారు.



## అనియుత విద్యా ఇన్ స్ట్రక్టర్లు, సూపర్ వైజర్లను ప్రభుత్వం ఆదుకోవాలి.



**జీలుగుమిల్లి పెన్ పవర్, ఆగస్టు 20 :**గత ప్రభుత్వ హయాంలో అనియుత విద్యా ఇన్ స్ట్రక్టర్లు,(ఎస్ ఎస్ ఏ)సూపర్ వైజర్లగా పనిచేయుచున్న వారికి పాఠశాలల్లో కనీస వేతన స్కేలు ప్రాతిపదికన నియామకాలు చేపట్టడానికి కార్యాచరణ చేపట్టినా నేటికీ కార్యరూపం దాల్చలేదని అనియుతా విద్యా ఇన్ స్ట్రక్టర్లు, సూపర్ వైజర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ స్ట్రక్టర్లు అడపా వెంకట్రావు, గుడెల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు నివాసం వద్ద మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బాల కార్మికులకు, వయోజనులైన నిరక్షరాస్యులకు రాత్రిపూట విద్యనందించే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనియుత విద్యా కేంద్రాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం 2001 లో ఈ కార్యక్రమాలను నిలిపి వేశారని అప్పటి నుండి సంఘం తరపున పోరాటాలు చేస్తూనే ఉన్నామన్నారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు ,అధికారులు స్పందించి అనియుత్ విద్యాకేంద్రాలలో పనిచేసిన వారికి గౌరవవేతనం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఆ మేరకు వినతి పత్రాన్ని ఎమ్మేల్యే కు అందచేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే సిరి బాలరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టీ నర్సాపురం మండల అధ్యక్షుడు అడప నాగరాజు, అనియత విద్య సూపర్వైజర్స్, ఇన్స్ట్రక్టర్స్ మధ్యాహ్నపు నాగర్జున, వన్నం. సూర్యచంద్రరావు, సుజాత, రాయల వెంకటేశ్వరరావు, సోడెం నాగేశ్వరరావు,రేళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు అరెస్ట్



**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 20:**ఆత్రేయపురం గ్రామంలోని ముదునూరి మురళి కృష్ణ రాజు ఇంటిలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారంతో మురళీకృష్ణ రాజు ఇంటిపై దాడి చేయగా ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతూన్నారు. ఆ వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుండి 40,800 రూపాయలను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్సై ఎస్. శ్రీనివాసు తెలిపినారు.

# అర్థమయ్యే రీతిలో విద్యాబోధన జరగాలి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం





**గంగవరం, పెన్ పవర్ ఆగస్టు 20 :** ఏజెన్సీలోని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎప్పటికప్పుడు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గంగవరం మండలం వేములోవ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించుచున్నది లేనిది విద్యార్థుల క్లాస్ రూములకు వెళ్లి ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులనుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు టైం టేబుల్ ప్రకారం ఎప్పటికప్పుడు వివిధ సబ్జెక్టులు ఉపాధ్యాయులు చెప్పాలని ఆయన అన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో పాస్ అవ్వాలని విద్యార్థులను ఆయన కోరారు. విద్యార్థుల విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదేవిధంగా విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉన్న ఎడల వెంటనే స్పందించి దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తీసుకుని వెళ్లి వైద్యం చేయించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు ఆహార పదార్థాలు పెట్టాలని ఆయన అన్నారు. ఈ ఆశ్రమ పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఈ ప్రాజెక్ట్ అధికారి వారి వెంట తాహసిల్దార్ సి హెచ్. శ్రీనివాసరావు, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, ఎంపీడీవో బి. శ్రీనివాసరావు, ఎంఈఓ 2 మల్లేశ్వరరావు, సిడిపిఓ లక్ష్మి, అసిస్టెంట్ గిరిజన సంక్షేమ శాఖ అధికారి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ శక్తిపై అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 20 :** జగ్గంపేటలోని శెట్టిబలిజిపేట రామాలయంలో మంగళవారం సీడీపీఓ ఎం.పూర్ణిమ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మిషన్ శక్తిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహిళల రక్షణ, భద్రత మరియు సాధికారత మిషన్ శక్తి ఉద్దేశం అన్నారు. ఆర్థికంగా శక్తి మంతులనుచేయడం, ఆర్థిక అక్షరాస్యత, సూక్ష్మ రుణాలు ఇవ్వడం మొదలైన వాటిని ప్రోత్సహించడం ద్వారా మహిళలపై సంరక్షణ భారాన్ని తగ్గించవచ్చన్నారు. పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను తరిమివేయాలని,
ఆపదలో ఉన్న మహిళలు, గృహహింసకు గురైన బాధిత మహిళలు, లైంగిక వేధింపులు, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం మొదలైన సామాజిక రుగ్మతలు పై ,చట్టపరమైన రక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జీఎంస్ కె ఆర్.జ్యోతి, ఏఎన్ఎం కె.బాబీ, మహిళలు పాల్గొన్నారు.

# దోమల నివారణ పై అవగాహన ర్యాలీ

- పరిసరాల పరిశుభ్రత పాటించాలి డాక్టర్ సునీల్





**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 20.** ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో దోమల నివారణ పై ప్రజలను చైతన్యపరిచే విధంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు పెరగకుండా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని,నీరు నిల్వ లేకుండా చూడాలని,ఫ్రైడే డ్రైడే పాటించాలని,దోమల వలన సంభవించే మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా ల నుండి రక్షణ పొందాలంటే
దోమతెరలు వాడాలని, దోమలు కుట్ట కుండా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని ప్రజలను ఉద్దేశించి అన్నారు.సర్ రోనాల్డ్ రాస్ ఆడ ఎనాఫిలిస్ దోమలో మలేరియా ను కలుగజేసే ప్లాస్మోడియం యొక్క లైంగిక జీవిత దశను 1897 వ సం ఆగస్టు 20న కనుగొన్నారు.ఆయనను గౌరవిస్తూ ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు డాక్టర్ సునీల్, డాక్టర్ రాజీవ్,
సూపర్ వైజర్ శ్రీనివాస్, వెంకటేష్,రత్తయ్య మరియు ఏఎన్ఎం లు,ఎంఎల్ హెచ్ పి లు,ఆశా కార్యకర్త లు,హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల సేకరణ లో జరిగిన అవినీతిని వెలికి తీయండి... ఎమ్మెల్యే నల్లమిల్లి...



**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 20.** అనపర్తి నియోజకవర్గంలోని అనపర్తి, బిక్కవోలు, పెదపూడి రంగంపేట నాలుగు మండలాల్లోనూ గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల పంపిణీ పేరుతో జరిగిన భూ సేకరణ ప్రక్రియలో ఆసాంతం అవినీతి జరిగిందని దీనిపై దర్యాప్తు చేసి జరిగిన అవినీతిని బయటపెట్టాలని నాలుగు మండలాల తహసీల్దారులను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన నాలుగు మండలాల తహసీల్దారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తి మండలానికి సంబంధించి యిళ్ళ పట్టాల పంపిణీ కోసం 87ఎకరాలు భూసేకరణ జరిగిందన్నారు. ఈ భూసేకరణ ప్రస్తుత మార్కెట్ రేటు కన్నా దాదాపుగా 17 లక్షలు ఎక్కువ పెట్టి ఒక్కో ఎకరం కొనుగోలు చేసారని దీనిలో దాదాపు 14.79 కోట్లు అవినీతి జరిగిందన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో డమ్మీ పట్టాలు ఇచ్చి రాజకీయ లబ్ది పొందాలని,ఏదైతే పట్టాల పంపిణీకి సంబంధించిన పద్ధతిని అనుసరించకుండా పంపిణీ చేపట్టారన్నారు. సేకరించిన భూములకు సంబంధించిన రైతులకు డబ్బు ఇచ్చిన తరువాత లేఔట్ చేసి, ఆ తరువాత లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, ఆ తరువాత మాత్రమే పట్టాల పంపిణీ చేయడం జరుగుతుంది. కానీ ఆ విధంగా కాకుండా రాత్రికి రాత్రి పట్టాలు తయారు చేసి పట్టాల పంపిణికి సిద్ధం చేయడ%శీ% జరిగిందన్నారు. ఇందులో అప్పటి జిల్లా కలెక్టర్, అప్పటి జాయింట్ కలెక్టర్ కూడా అవినీతిలో భాగస్వాములు మరియు రెవిన్యూ అధికారులు కూడా భాగ స్వాములుగా ఉన్నారన్నారు. దానిపై సంపూర్ణ%శీ%గా విచారణ జరిపించడం కోసం వివరాలు సేకరించడం జరిగిందన్నారు.గతం ప్రభుత్వం హయాంలో అప్పటి బిక్కవోలు తహసీల్దార్ పోసుబాబు వెనుకటి తేదీలతో యిళ్ళ పట్టాలు పంపిణికి సిద్ధం చేయడం, దానిపై ఎలక్షన్ కమిషన్ కి, జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగిందన్నారు. దానిపైన కూడా వివరాలు సేకరించడం జరిగింది. త్వరలోనే ఈ అవినీతి విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఇక్కడ జరిగిన అవినీతిపై సంపూర్ణ%శీ%గా విచారణ జరిపి%శీ%చాలని కోరుతానన్నారు.

# గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 20 :** ఏజెన్సీలోని గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు తయారు చేసి సమర్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా. సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వ్యవసాయ శాఖ , పశుసంవర్ధక శాఖ, హార్టికల్చరల్ అధికారులతో, కృషి విజ్ఞాన కేంద్ర అధికారులతో గిరిజన రైతులు అభివృద్ధి చెందే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన రైతులకు ఈ క్రాపింగ్ బుకింగ్ తో పాటు పంటల బీమా చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఏజెన్సీలోని గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీపై వరి విత్తనాలు పచ్చిరొట్ట ఎరువులు సరఫరా చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గిరిజన రైతులకు పిఎం కిసాన్ క్రెడిట్ కార్డులు ఎంతమందికి ఉన్నవి ఆయన ఆరా తీశారు. ఈ సంవత్సరం సుమారు ఎన్ని ఎకరాలలో రైతులు వరి సాగు చేయుచున్నది ఆయన ఆరా తీశారు అదేవిధంగా పత్తి. వివిధ రకాలైన పప్పులు ఎంతమంది సాగు చేయుచున్నది అదేవిధంగా ఎన్నికరాలలో సాగు చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని పశువులకు వ్యాధులు ప్రబలకుండా ఎన్ని పశువులకు టీకాలు వేసింది, ఎన్ని మేకలకు టీకాలు వేసింది, ఎన్ని కోళ్లకు టీకాలు వేసింది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని పశువులకు వ్యాధులు రాకుండా 100% టీకాలు వేయాలని ఆయన ఆదేశించారు. ఏజెన్సీలోని ఒక్కొక్క మండలానికి 25 పశువుల షెడ్లు గోకుల పథకం ద్వారా ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పశువులకు సంబంధించిన జియో ప్యాకింగ్ చేయాలని ఆయన ఆదేశించారు. హార్టికల్చర్ ద్వారా ఈ సంవత్సరం జీడిమామిడి మొక్కలుతో పాటు ఏ పండ్ల మొక్కలు రైతులకు సరఫరా చేయుచున్నది ఎన్ని ఎకరాలకు సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గిరిజన రైతులు పండించే పంటను కోతులు పాడు చేయుచున్న కారణంగా రైతులకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఈసమావేశంలో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, పీహెచ్ఓ చిట్టిబాబు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ్ కెవి చౌదరి, సావిత్రి, మండల వ్యవసాయ శాఖ అధికారులు కె. లక్ష్మణ్, విశ్వనాథ్ కెవికె సీనియర్ శాస్త్రవేత్తలు ఆదర్శ, వీరాంజనేయులు, ఎఫ్ డిఓ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని రక్షించండి




**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 20 :** ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక వెలుగు ఆఫీస్ నందు పులి ప్రసాద్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించాలని ప్లాస్టిక్ వాడకం వలన రోగాల బారిన పడుతున్నారు. క్యాన్సర్ వ్యాధికి గురవుతున్నారు. ప్లాస్టిక్ కవర్లు ద్వారా మార్కెట్ నుండి అనేక వస్తువులు తీసుకువచ్చి కవర్లను ఇష్టనుసారంగా రోడ్లమీద పడేస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధించడం మనందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేయించినారు. ఇన్చార్జ్ ఎంపీడీవో ఏవివివి ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను ఇస్తానుసారంగా వాడకుండా తెచ్చిన కవర్లను ఇంటిలో చెత్తను ప్రభుత్వం ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలో తడి చెత్త పొడి చెత్త కింద ఉపయోగించుకోవాలన్నారు. ఆ ప్లాస్టిక్ కవర్లను పంచాయితీ సిబ్బంది దూరంగా తీసుకెళ్లి డంపింగ్ యార్డ్ ల ద్వారా వేరు చేసి ప్లాస్టిక్ కవర్లను తగులు పెడతారని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వెయ్యాలన్నారు. వెలుగు ఏపీఎం సిహెచ్ జగదీశ్వరి మాట్లాడుతూ మహిళలు ఎక్కువగా ఊడిపోయినటువంటి తలను దాసి ప్లాస్టిక్ వస్తువులు ఇచ్చే వారికి ఉపయోగిస్తుంటారు అటువంటి ప్లాస్టిక్ నిషేధించాలి స్టీల్ సామానులను ఉపయోగించాలి. క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏదైనా ప్రారంభించాలంటే మహిళల ద్వారానే సాధ్యమవుతుందని అటువంటి మహత్తర కార్యక్రమం మహిళల ద్వారానే సాధ్యమని ప్లాస్టిక్ నిషేధించడానికి అందరూ ప్రతిజ్ఞ పూనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రాజన్ రాజు డివిజనల్ ఎఫ్ టిసి కేఎల్ఎస్ గణేష్, మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి





- రంపచోడవరం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బాబు

**గంగవరం/ రంపచోడవరం ,పెన్ పవర్ ,ఆగస్టు 20:** కస్తూరిబా బాలిక విద్యాలయం కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని రంపచోడవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ,మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పి బాబు ఆదేశించారు. మంగళవారం రంపచోడవరం మండలం ఇర్లపల్లి లో గల కస్తూరిబా బాలిక విద్యాలయం, కళాశాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా విద్యార్థుల చదువు, ఉపాధ్యాయ పనితీరు, లోటుపాట్లను ప్రతి ఒక్క తరగతి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వసతులను మరుగుదొడ్లను పరిశీలించి అపరిశుభ్రమైన పరిసరాలు, బాలికలకు పెడుతున్న ఆహారం, గదులు, డైనింగ్ హాల్, డార్మెంటరీ ఫ్యాన్లు మొదలైన వాటికోసం అడిగి గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు .బాలికల భవిష్యత్తు పట్ల మన వంతు కృషి చేసిన బాధ్యత మనపైనే ఉందని వారికి అవసరమైన మౌలిక వసతులు పట్ల అశ్రద్ధ తగదని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మండల న్యాయ సేవాధికార సంస్థ యొక్క ప్రత్యేకతను వివరించారు. విద్యార్థుల సమస్యల కోసం లీగల్ సర్వీస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు. ఆయన వెంట న్యాయవాదులు వై శ్రీనివాస్, సంతోష్ కుమార్, కోర్టు సూపరెంటెంట్ నాగభూషణం తదితరులు ఉన్నారు.




# హెచ్ఐవిపై అవగాహన సదస్సు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 20:** స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మంగళవారం మీకు తెలుసా కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. స్వరాజ్య అభ్యుదయ సేవాసమితి సాస్ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. హెచ్ఐవి మరియు లైంగికంగా సంక్రమించి అంటు వ్యాధుల గురించి సమాచారం అందించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలల పాటు నాక్కో నేతృతంలో మీకు తెలుసా రాష్ట్రస్థాయి ఇంటెన్సి ఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కాకినాడ జిల్లా జిల్లా మీల్స్ నియంత్రణ సంస్థ వారిసూచన ప్రకారం స్వరాజ అభ్యుదయ సేవాసమితి సాస్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మేనేజర్ వి.రాజేష్, ఏఎన్ఎం టి. సత్యవతి, అవుట్రూట్ వర్కర్స్ శేషారత్నం, అనిల్ కుమార్, మణికుమారి, కృప పాల్గొన్నారు.


# ఫిజియోథెరపీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



- మండల విద్యాశాఖ అధికారి చౌదరి

**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 20 :** భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి వి.ఆర్.కె. చౌదరి అన్నారు. పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మాగాంధీ పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఏవిధంగా విద్యను బోధిస్తున్నారు, ఫిజియోథెరపీ వైద్య శిబిరం వివరాలను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో చౌదరి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు చికిత్స, సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. వివిధ కారణాలతో దివ్యాంగులైన చిన్నారుల బంగారు భవిష్యత్‌కు వీటి ద్వారా భరోసా ఇస్తోందని, వైకల్యాన్ని జయించి, వారు జీవితంలో రాణించేందుకు మార్గం చూపుతోందని తెలిపారు. అనంతరం భవిత కేంద్రానికి సంబంధించిన అన్ని రికార్డులు, సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.ఎల్. శివజ్యోతి, వైద్యురాలు డాక్టర్ బి. అపర్ణ, భవిత ఉపాధ్యాయులు బి. దుర్గాప్రసాద్ రెడ్డి, బి. ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మరిడమ్మ హుండీ ఆదాయం లెక్కింపు



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 20 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి హుండీల ఆదాయాన్ని ఈనెల 21వ తేదీన లెక్కించనున్నట్లు దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ చేబ్రోలు రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ, రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో ఈ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# విద్యుత్ ఆదా కు సరైన మార్గం సోలార్ విధానం: కలెక్టర్







● సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -20:** విద్యుత్ ఆదాకు సోలార్ విద్యుత్ విధానం సరైన మార్గమని కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ చాంబర్ వెలుపల క్యారిడార్ లో విద్యుత్ ఆదాకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు, వినియోగదారుల బిల్లులు చెల్లింపుకు ఏర్పాటు చేసిన ప్రచార సాధనాలను కలెక్టర్ పరిశీలించి, సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఏర్పాటు ఎంతో లాభదాయకం అన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం క్రింద సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడానికి పెద్ద మొత్తంలో రాయితీ అందుతుందని స్పష్టం చేశారు. పెరుగుతున్న విద్యుత్ బిల్లులతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు మోయలేని భారం పడుతుందన్నారు. ఈ సమస్య పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇంటి పైకప్పు పై సోలార్ ప్యానళ్ళను ఏర్పాటు చేసుకుని ఉచిత విద్యుత్ పొందడమే కాకుండా మిగుల విద్యుత్తును విక్రయించి ఆదాయం పొందవచ్చునన్నారు. ఆన్లైన్ లో విద్యుత్ బిల్లులు చెల్లింపు జరిపేలా విద్యుత్ శాఖ చర్యలు తీసుకుందన్నారు.. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు WWW.pmsuryaghar.giv.in/ APEPDCL వెబ్ సైట్ ద్వారా PMSURYAGHAR పోర్టర్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంలో విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్, డిఈఈ రాజగోపాల్ చౌదరి, తదితరులు ఉన్నారు.

## మావుళ్ళమ్మను దర్శించుకున్న కలెక్టర్ నాగరాణి



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -20:** భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారిని కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం దర్శించుకున్నారు. కలెక్టర్ కు ఆలయ అధికారులు పూర్ణకుంభం స్వాగతం పలికి, భాజాభజంత్రీలతో అంతరాలయానికి ఆహ్వానం పలికారు. అనంతరం ఆలయ వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచన మండపంలో మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు అందజేసి ప్రసాదాలు అందజేయగా, ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేష వస్త్రం, అమ్మవారు ఫోటోను కలెక్టర్ కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషన్ బుద్ధ మహాలక్ష్మి గణేష్, భీమవరం డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వర తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పై వినతి పత్రం

-మా సమస్యలు పరిష్కరించాలి ఏటిఏ



**కూనవరం,పెన్ పవర్, ఆగస్టు 20.** ఉపాధ్యాయ సమస్యలను తక్షణం పరిష్కరించాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు కు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏ టి ఏ యూనియన్) జిల్లా అధ్యక్షులు సరియం అనిల్ కుమార్,కట్టం వీరయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జిల్లాల ప్రాతిపదికన డీఎస్సీ నోటిఫికేషన్ ను 100 శాతం ఉపాధ్యాయ పోస్టులను ఎస్టీలకు కేటాయించాలని కోరారు. జిల్లాలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న అయాలు,నైట్ వాచ్ మెన్ ల జీతాలు చెల్లించాలి.

ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాథమిక పాశాలల్లో తప్పనిసరి గా ఒక ఉపాధ్యాయుడు ఉండేలా,

జిల్లాలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాలలో పబ్లిక్ పరీక్షలు రాసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

## రోడ్ల మరమ్మతు పనుల పరిశీలన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 20:** ప్రత్తిపాడు బైపాస్ నుంచి బాదంపూడి వరకు రోడ్డు అద్వాన స్థితికి చేరుకుంది. దీనికి తోడు వర్షాలు అధికంగా కురవడంతో ఇవి మరింత గోతులు పడి పాదచారులు సైతం నడవలేని పరిస్థితిగా మారిపోయింది. వివిధ వాహనాల్లో వెళ్లి ప్రయాణికులు సైతం ఈ రోడ్డు వెంబడి వెళ్లడానికి ఇష్టపడలేదు. కొన్ని బస్సులు అయితే తాడేపల్లిగూడెం రాకుండానే బైపాస్ మీదుగా బాదంపూడి మీదుగా ఏలూరు విజయవాడ తదితర ప్రాంతాలకు విడిపోతున్నాయి. ఈ పరిస్థితులను గమనించిన స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష చేసి గోతులు పడిన చోట్ల మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు దీంతో ఆర్ అండ్ బి అధికారుల ఆధ్వర్యంలో ఈ మరమతు పనులు చురుగ్గా సాగుతునాయి. ఈ పనులను శాసనసభ్యులు శ్రీనివాస్ మంగళవారం పరిశీలిం చారు. రోడ్ల నిర్మాణానికి ముందు తాత్కాలిక మరమ్మతులు చేయాలని ఆదేశించిన ఎంఎల్ఎ విషయం తెలిసిందే. పనులు ఎంతవరకు జరుగుతున్నాయో వాటి నాణ్యతను శాసనసభ్యులు ప్రత్యక్షంగా పరిశీలించారు. రానున్న రోజుల్లో తుఫాన్లు ఉన్న నేపథ్యంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# కోట సత్తెమ్మ ఆశీస్సులుండాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు 20:** అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోట సత్తెమ్మ అమ్మవారిని ప్రార్ధించానని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి అన్నారు. మంగళవారం ఆయన కోట సత్తెమ్మ ఆలయాన్ని సందర్శించిన ఆయనకు దేవాదాయ శాఖ అధికారులతో పాటు పురోహితులు స్వాగతం పలికారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించి గౌరవ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ వేతనం ఇప్పించమని బి.ఎల్.ఓ లు వినతిపత్రం అందజేత



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 20:** ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలు విజయవంతంగా జరగడానికి బూత్ లెవెల్ ఆఫీసర్ల కృషి అందరికీ తెలుసు. కానీ గత నాలుగేళ్లుగా వారికి రావాల్సిన గౌరవ వేతనం సక్రమంగా రాకపోవడంతో అది ఇప్పించమని ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం బి.ఎల్.ఓ లుగా పని చేస్తున్న వారు ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం గత 4 సంవత్సరాలగా ఓటర్ లిస్టు సవరణలు, క్లెయిమ్ ల తయారి, మార్పులు చేర్పులు, ఆధార్ లింకింగ్, హౌస్ టు హౌస్ సర్వే, స్పెషల్ క్యాంపెయిన్ లు నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లో కుడా వారు పని చేస్తున్నామని, పని వేళలతో సంబంధం లేకుండా మా యొక్క రెగ్యులర్ విధులతో పాటు అదనంగా బి.ఎల్.ఓ విధులు నిర్వర్తిస్తూ తీవ్ర పని భారానికి గురి అవుతున్నామని అన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం బి.ఎల్.ఓ గా అదనపు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రతి త్రైమాసికానికి 1500 రూపాయల చొప్పున సంవత్సరానికి 6000 రూపాయలు గౌరవ వేతనంగా చెల్లించవలసియున్నదని అన్నారు. గత 4 సంవత్సరాలలో కేవలం రెండు, మూడు త్రైమాసికాల వేతనం మాత్రమే చెల్లించారని, గౌరవ వేతనం సక్రమంగా చెల్లించుట లేదని గగ్గోలు పెట్టారు. విధులకి అవసరమైన స్టేషనరి, మీటింగ్ లకి హాజరు కావడానికి కూడా సొంత డబ్బులే ఖర్చు చేయాల్సి వస్తుందని, ఇప్పటికే తీవ్రమైన పనిభారంతో ఉన్న ఇలా అదనపు వ్యయాలు కూడా తోడు అయ్యాయని, ఇప్పటి వరకు వారికి రావాల్సిన గౌరవ వేతనం చెల్లించుటకు చర్యలు తీసుకోవాల్సినదిగా తాళ్లపూడి మండల తహసీల్దార్ కార్యలయ సిబ్బంది ఆర్ఐ కిషోర్ కు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన అధికారులు సంబంధిత అధికారులకు విషయాన్ని తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఓ లుగా విధులు నిర్వర్తిస్తున్న వీఆర్వోలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఈ-పంట ఖరీఫ్ ఇప్పటివరకు 96,571 ఎకరాల్లో పంట నమోదు చేయబడింది

● జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు




**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్ట్ 20:** జిల్లాలో ఈ-పంట ఖరీఫ్ 2024 ఇప్పటివరకు 96,571 ఎకరాల్లో పంట నమోదు చెయ్యడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు పేర్కొన్నారు. మంగళవారం కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ, పౌర సరఫరాల శాఖల అధికారులతో, కొవ్వూరు డివిజన్ మండల తాహసిల్దార్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ ఈ-పంటలో వివరాలు నమోదు ద్వారా వ్యవసాయ, అనుబంధ శాఖలోని అన్ని పథకాలకు ప్రామాణికంగా తీసుకోవడం జరుగు తుందన్నారు. పంటల భీమా, ధాన్యం కొనుగోలు తదితర వివరాల్ని వెబ్ ల్యాండ్ తో కూడి పంట సాగు ధ్రువీకరణ పత్రాలు మరియు ఈ-ఫిష్ డేటాలతో అనుసంధానించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ ఈ-పంటను ఆగస్టు ఒకటోవ తేదీ నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో వ్యవసాయ సాగు విస్తీర్ణం 1,72,494 ఎకరాలు, ఉద్యానవన సాగు విస్తీర్ణం 1,37,759 ఎకరాలుగా ఉందన్నారు. జిల్లాలో వివిధ పంటలకు 3,10,253 ఎకరాలు మొత్తం సాగు విస్తీర్ణంలో ఉందన్నారు. ఈ-పంట నమోదు చేయడానికి సెప్టెంబర్15వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉందని, ఈ లోగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఈ- పంట నమోదు నూరు శాతం అమలు అయ్యేవిధంగా అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు. ఈ-పంట నమోదు ప్రక్రియ వచ్చేనెల 5వ తేదీ నాటికి జిల్లాలో నూరు శాతం పూర్తి కావాలని అధికారులకు లక్ష్యంగా చేసుకుని ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పంట సాగు ధ్రువపత్రాలను రైతులకు వెంటనే సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు అందజేయాలని, పర్యవేక్షించాలని తహసిల్దారులను ఆదేశించారు. కెఆర్సిసి డిప్యూటీ కలెక్టర్ కొవ్వూరు ఇంచార్జి ఆర్.డి.ఓ ఆర్.కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఈ-పంట నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ నెలాఖరు నాటికి పూర్తిగా ఈ-పంట నమోదు చేయాలని, ఆమేరకు రైతులకు అవగాహన కల్పించి పంట నష్టపోయినప్పుడు పంటల భీమా పథకం, ఇతర ప్రభుత్వ పథకాలు లబ్దిపొందేందుకు ఈ-పంట నమోదు తప్పనిసరి అని తెలిపారు. జిల్లాలో దాదాపు 30 వేల హెక్టార్లలో ఖాళీ భూములు ఉన్నాయని వీటిని అంచనా వేసి పంట సాగుకు ఏవిధంగా ఉపయోగపడతాయో ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేసారు. ఈనెలలో జరిగే సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనే విధంగా చైతన్యం కల్పించాలని ఇందుకు సంబంధించిన ఎలుకలమందు ఇప్పటికే వ్యవసాయ శాఖ కార్యాలయమునకు చేరవేయడం జరిగినదని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ టెక్నికల్ ఏవో ఈ-పంట వెబ్ మొబైల్ అప్లికేషన్ ఖరీఫ్ 2024 పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

జిల్లా పౌరసరఫరాల అధికారి పి.విజయ భాస్కర్ మాట్లాడుతూ మండలాల్లో పౌరసరఫరాల డిప్యూటీ తాహసిల్దారులు, తాహసిల్దారులు సంబంధిత రేషన్ దుకాణాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసేందుకు ఏర్పాట్లు చేయుచున్నామని తెలియజేశారు. రైస్ మిల్లు దగ్గర నుండి ముందుగా 50 శాతం గన్ని బ్యాగ్స్ తీసుకొని రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైతు సేవా కేంద్రాల్లో ఉంచాలన్నారు. రైస్ మిల్లులు కెపాసిటీ నిర్ధారించేందుకు రైస్ మిల్ లను తనిఖీలు నిర్వహించి, వాటి నిలవ సామర్థ్యం నిర్ధారించాలన్నా రు. ప్రతి రైస్ మిల్లుకు కస్టోడియన్ ఆఫీసర్, పెద్ద మిల్లులకు సిఎస్ డిటిలు, చిన్నమిల్లులకు ఆర్ఐ, వీఆర్వోలను నియమించడం జరుగుతుందని తెలిపారు. అక్రమ నిల్వలు, పిడిఎస్ కొనుగోలు, జరగకుండా రైస్ మిల్లులపై నిఘా ఉంచాలన్నా రు. జిల్లా సివిల్ సప్లై అధికారి టి.రాధిక మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ అవసరమైనటు వంటి సామాగ్రిని, సాంకేతిక అంశాలను సమకూర్చుకుని ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి పి.విజయ భాస్కర్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, బి.సుజాత కుమారి, వ్యవసాయ శాఖ అధికారులు, కొవ్వూరు డివిజన్ తాహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## 23న జరగనున్న గ్రామసభలు విజయవంతం చేయండి

జనసేన అధ్యక్షుడు సిద్దు



**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 20:** ఈనెల 23న ప్రతి పంచాయతీలో జరిగే గ్రామసభలను విజయవంతం అయ్యేవిధంగా జనసైనికులు సిద్ధంగా ఉండాలని జనసేన మండల కమిటీ అధ్యక్షుడు కె సిద్దు కోరారు .రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామసభల నిర్వహణలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చే విధంగా జనసేన పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అవసరమయ్యే పనులను గుర్తించి అర్హత గల ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి అవకాశాలను చూపించాలన్నారు.

## బస్సు సౌకర్యం కోసం డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన జనసేన పార్టీనాయకులు



**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్ట్ 20:** కొవ్వూరు నుండి ద్వారకాతిరుమల వెళ్ళుటకు బస్సు సౌకర్యం కల్పించాలని కొవ్వూరు డిపో మేనేజర్ కుమార్ కు వినతిపత్రం సమర్పించినట్లు జనసేన పార్టీ తాళ్లపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కొవ్వూరు నుండి ద్వారకాతిరుమల వెళ్ళడానికి బస్సు సౌకర్యం ఉండేదని, తాళ్లపూడి మీదుగా ద్వారకాతిరుమల వెళ్లే బస్సు వెక్కి తాళ్ళపూడి చుట్టుప్రక్కల గ్రామాల వారు వెంకటేశ్వరస్వామి దర్శించుకునేవారని అన్నారు. బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల సౌకర్యార్థం కొవ్వూరు నుండి తాళ్లపూడి మీదుగా ద్వారకాతిరుమలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు జనసేన పార్టీ తరపున కోరినట్లు పేర్కొన్నారు. డిపో మేనేజర్ కుమార్ వెంటనే స్పందించి పై అధికారులకు తెలిపి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపినట్లు గంటా కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గాయత్రి వెంకటేశ్వరావు, కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, చాగల్లు మండల అధ్యక్షులు ఉప్పులూరి చిరంజీవి, కొవ్వు టౌన్ ప్రెసిడెంట్ దేగల రాము, కళ్ళేపల్లి ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి...



**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు20:** మండలంలో ఇందుకూరుపేట పోతిరెడ్డి వారి చెరువు దగ్గర సోమవారం రాత్రి సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు, సోమవారం రాత్రి రొయ్యల ఫ్యాక్టరీ కి సంబంధించిన బస్ కూలీలను దింపి తిరిగి వస్తున్న సమయంలో ఇందుకూరుపేట సమీపంలో రోడ్డుమీద నడుచుకుంటూ వెళుతున్న ఒక వ్యక్తిని ఢీ కొట్టింది. గాయపడిన వ్యక్తిని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న దేవీపట్నం ఎస్సై కె.వి నాగార్జున ప్రమాదానికి గల కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు.

# శాంతివర్ధన మినిస్ట్రీస్ లో అధికారులు ఆకస్మిక తనిఖీలు





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 20 :** మండల పరిధిలోని పులిమేరు గ్రామంలో గల శాంతివర్ధన మినిస్ట్రీస్ ను రెవెన్యూ అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో పరిశుద్ధాత్మ అగ్ని స్తుతి ఆరాధన మందిరం పేరిట నడుపుతున్న అనాధాశ్రమంలో సోమవారం కలుషిత ఆహారం తిని ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడగా, 80 మంది వరకు అస్వస్థతకు గురైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సకిలి ఆదేశాల మేరకు అధికారులు ఈ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా శాంతివర్ధన మినిస్ట్రీస్ కు సంబంధించిన రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టికతో పాటు వంటగదిని పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో బోధనాంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్య, వసతిపై సంస్థ నిర్వాహకులు రాయవరపు వీరబాబు, రాయవరపు సత్యలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో పెద్దాపురం తహసీల్దార్ సిహెచ్. వెంకటలక్ష్మి, తదితర అధికారులు, పాల్గొన్నారు.ం

# డాక్టర్ హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు20:** కలకత్తాలోని డాక్టర్ ను అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసేన, కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక జగదాంబ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ అభయకు తక్షణమే న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బిజెపి జిల్లా నాయకులు చాత్రాతి ప్రసాద్, కూటమి నాయకులు పిన్నమనేని మధు, ఉండవల్లి సోమ సుందరం, సుంకవల్లి సాయి, కొండపల్లి ప్రసాద్, చిర్రి శ్రీను, పద్దం వెంకటకృష్ణ, కక్కిరాల అప్పారావు, కకిరాల ఉపేంద్ర, పసుపులేటి ప్రసాద్, కోలా మధు, విద్యార్థులు గ్రామస్తులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసతి గృహాలను తనిఖీ చేసిన తహసిల్దార్





**వై రామవరం,పెన్ పవర్, ఆగస్టు 20 :**మండలంలోని లోయర్ పార్ట్ లో ఉన్న మూడు వసతి గృహాలను మండల తాహసిల్దార్ కే. అనసూయ మంగళవారం తనిఖీ చేశారు. యార్లగడ్డ లో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల వసతి గృహాన్ని,పి. ఎర్రగొండ లో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల వసతి గృహాన్ని, వై. రామవరం లో ఉన్న ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుచున్న మెనూ పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థులు అనారోగ్యాలకు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత డిప్యూటీ వార్డెన్, ప్రధాన ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించి,మందులు వాడించాలన్నారు. జ్వరాలు బారిన పడిన ఏ విద్యార్థులను స్వగృహాలకు పంపరాదని, మీ పర్యవేక్షణలోనే వైద్య సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఏ విధమైన సమస్యలు వచ్చినప్పుడు పై అధికారులకు తెలియజేయాలని సూచించారు.విద్యార్థుల సంరక్షణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భారత్ బంద్ విజయవంతం చేయండి



**పెనుమంట్ర, పెన్ పవర్,ఆగస్టు-20:**నేడు జరిగే భారత్ బంద్ ను . విజయవంతం చేయాలని అంబేద్కర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర సితారామ్ మాల కోరారు. మంగళవారం ఆచంట మండలం కొడమంచిలి లో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీవకరణ క్రిమిలేయర్ ను సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గాలు, వివిధ బహుజన సంఘాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం భారత్ బంద్ కు పిలుపు నిచ్చాయన్నారు. ఇందులో భాగంగా మాలమహానాడు, ఎస్సి ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21న ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నిరసన బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు స్థానిక పంచాయతీ వద్ద అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,

అనంతరం భారత్ బంద్ కు సంఘీబావం తెలిపారు. మండలంలో ఉన్నా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు, అన్ని విద్యా సంస్థలు, రవాణా సంస్థలు, ప్రభుత్వ ఆఫీసులు, వర్తక, వ్యాపారస్తులు, కాఫీ హెటల్స్, భోజన హెూటల్స్, వారు సంబందిత శాఖలను సహకరించాలని కోరారు,

రేపు జరగబోయే భారత్ బంద్ ప్రతి ఒక్కరూ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పుచ్చకాయల నాగార్జున, బొరుసు రాంబాబు, పోలుమూరి శేఖర్ బాబు, జిత్తుక మురళీ,సాక సురేష్, నిమ్మితి వేణు బాబు, నెలపూడి రమణ, చికిలే శేఖర్, గుమ్మడి కమలరాజు, వరసాల వినోద్, జిల్లెళ్ళ మహేష్ బాబు, వరసాల నాగేంద్ర, బీరా గోపాల్, ఇంజెటీ బాలరాజు, తరపట్ల అంబెద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరిసే సోమేశ్వరరావు పుట్టినరోజు





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగస్టు20:** భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు పుట్టినరోజు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత కాపు కళ్యాణ మండపంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నరిసే పుట్టినరోజు వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం బ్లడ్ గ్రూపు నిర్ధారణ పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న శ్రీ కనకదుర్గ ఆటో యూనియన్ కార్మికులకు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, పట్టణ టిడిపి ప్రెసిడెంట్ పట్నాల రాంపండు, బిజెపి ఎస్టీ మోర్చా జాతీయ నాయకులు సింగం జగపతి రామయ్యతో కలిసి నరిసే సోమేశ్వరరావు సుమారు 50 మందికి యూనిఫారం దుస్తులు పంపిణీ చేశారు. అక్కడ నుంచి స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పడాల వృద్ధాశ్రమానికి చేరుకుని వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సోమేశ్వ రరావు పుట్టినరోజు సందర్భంగా కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు గనులు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త పసుపులేటి వెంకట రామారావు చైనా నుంచి ఫోన్ చేసి సోమేశ్వరరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల మల్లికార్జునరావు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు అభినందనలు తెలిపారు.

# వసతి గృహాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలి

**నిర్వాహకులతో కమిషనర్ భావన**



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 20 :**వసతి గృహాల్లో ఆశ్రయం విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణ పరిస్థితులు కల్పించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. ఇటీవల అనకాపల్లి జిల్లా కోటవురట్లలోని ఓ వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరిగి చిన్నారులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశాల మేరకు తహసీల్దార్, పోలీసు, శిశు సంక్షేమ శాఖ అధికారులు కాకినాడ జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిల్లల సంరక్షణ గృహాలు, వసతిగృహాలు, ఆశ్రమాల్లో పరిస్థితులపై తనిఖీ చేస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం రాత్రి ఏడున్నర గంటలకు నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్, ఐసీడీఎస్ పీడీ ప్రవీణ్, తదితరులు కాకినాడ నగరంలోని పలు వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులు ఎంతమంది ఉంటున్నారు? వారికి సరైన వసతులు ఉన్నాయా? లేదా? వారు తినే ఆహారం ఎలా ఉంటుంది?, ఆరోగ్యకరమైన వాతావరణం ఉందా? వంటి విషయాలను స్వయంగా పరిశీలించారు. భోజనం బాగుంటుందా? అంటూ చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. వారు ఏమి చదువుతున్నారు? తల్లిదండ్రులు ఉన్నారా? వారు ఏం చేస్తున్నారు? వంటి వివరాలు ఆరా తీశారు. ముందుగా కమిషనర్ కలెక్టరేట్ వెనుక ఉన్న ఓ వసతి గృహాన్ని పరిశీలించారు. అక్కడ విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీబీఎం కాలేజ్ రోడ్డులోని కల్వరి సందేశ్ వసతి గృహాన్ని పరిశీలించారు విద్యార్థులు ఎలా చదువుతున్నది? వారికి ఎటువంటి ఆహారం అందుతుంది? పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే భాస్కర్ నగర్ వాటర్ ట్యాంకర్ సమీపంలో ఉన్న పరివర్తన వసతి గృహాన్ని కూడా పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితులను గమనించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వసతిగృహాలను నడపాలని సూచించారు.

# ఘనంగా జేఎన్టీయూకే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 20 :** జెఎన్టియుకె కాకినాడ విశ్వవిద్యాలయ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ప్రాంగణంలోని అలూమిని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్జి. మురళీకృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ మాట్లాడుతూ జెఎన్టియుకె ఆవిర్భవించి నేటికి16సంవత్సరాలు అయిందన్నారు.ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇన్చార్జి చైర్మన్ ప్రొ. కె. రామ్మోహనరావు ముఖ్యఅతిథిగాను, గౌరవ అతిథిగా కాకినాడ సీ పోర్ట్స్ (ప్రైవేట్) లిమిటెడ్ (కెఎస్ పిఎల్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సిఓఓ) ఎం.మురళీధర్ విచ్చేసారన్నారు.గత 16 సంవత్సరాలుగా ఎందరో ఉపకులపతులు వర్సిటీ అభివృద్ధికి కృషి చేశారని, జేఎన్టీయూకేకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తీసుకువచ్చారని ఇక్కడ విద్య నేర్చిన విద్యార్థులు పలు దేశాలలో ఉన్నత పదవులు అధిష్టించి దేశానికి తద్వారా రాష్ట్రానికి, వర్సిటీకి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. గత ఉపకులపతులు సూచించిన మార్గంలో పయనించి వర్సిటీని మరింత ఉన్నతస్థాయికి తీసుకువెడతానని తెలిపారు. ముఖ్యఅతిధులు సందేశం అందించారు.ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశేష ప్రతిభ కనబర్చిన జెఎన్టియుకె అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా అవార్డులను అందజేశారు.జెఎన్టియుకె ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ ,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓఎస్డి ఎం.వి.ఆర్. కృష్ణతేజ, మరియు ప్రొవిజెన్స్ లాజిస్టిక్స్ ఐజి పిహెచ్ఎ. రామకృష్ణకి యంగ్ ఆచీవర్స్ అవార్డులను ప్రధానం చేశారు.ఈ వేడుకలకు అతిథులు, మాజీ ఉపకులపతులు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు,ఉన్నత విద్యాశాఖాధికారులు, విద్యావేత్తలు, జెఎన్టియుకె టీచింగ్ %ు% నాన్ టీచింగ్ స్టాఫ్, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి. రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, ఓఎస్డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవత శాంతి ర్యాలీ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 20:**మండల కేంద్రం అయిన ఉండిలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావం సందర్భంగా మంగళవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈఓపిఆర్డీ రామకృష్ణ జెండా ఊపి దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిగా ప్రజలంతా ఉండాలన్నారు. ప్రపంచ శాంతిని అందరూ ఆకాంక్షించాలన్నారు. సంస్థ అధ్యక్ష కార్యదర్సులు పి ఆర్ కృష్ణం రాజు, డాక్టర్. గాదిరాజు రంగరాజు నాయకత్వం వహించారు. వారు మాట్లాడుతూ హింసా ప్రవృత్తిని కొన్ని దేశాలు విడనాడాలన్నారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, యుద్ధం వద్దు శాంతి ముద్దు, వంటి నినాదాల తో విద్యార్థులు పురవిధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ కొమ్మన నాగబాబు, కో చైర్మన్ దంగేటి రామలింగేశ్వర రావు,గాదిరాజు వెంకటేశ్వర రాజు,మానవత కోశాధికారి సత్యనారాయణ,యర్రా విక్రమ్, పరంశెట్టి ఆంజనేయులు, రాయి రాములమ్మ, పెన్మెత్స రంగ ప్రసాద్ రాజు, తోట ఏసుబాబు,దివ్య కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మానవత మూర్తులు పాసల్గొన్నారు.

# ఓటు నమోదుకు సెప్టెంబర్ 3 తుది గడువు: తహసిల్దార్ సయ్యద్

**అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ**



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -20:**తూర్పు-పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు తుది గడువు సెప్టెంబరు 3తో ముగియనుందని పోడూరు తహసిల్దార్ సయ్యద్ మౌలాన ఫాజిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జరుగుబోవు ఎన్నికల నేపథ్యంలో ఓటర్ గా నమోదు చేసుకొనుటకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రవేటు పాఠశాలలో 3 సంవత్సరాలు తగ్గకుండా విధులు కొనసాగిస్తున్న ఉపాధ్యాయులు కూడా అర్హులని తెలిపారు. ( ఫారం-19) పోడూరు తహసిల్దార్ కార్యాలయములో అందుబాటులో ఉంచామన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం ఓటర్ నమోదు చేసుకొనుటకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఓటర్ నమోదు విషయంలో మండల విద్యశాఖాధికారి, టీచర్ అసోసియేషన్ మోనటరింగ్ చేయుటకు పోడూరు మండల తహసిల్దార్ సయ్యద్ మహమ్మద్ ఫాజిల్ తెలియజేశారు. ఈ ఓటర్ నమోదుకు అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ విజ్ఞప్తి చేశారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యస్పందన



**తాడేపల్లి గూడెం, పెన్ పవర్, ఆగష్టు 20:**
మండలంలోని కడియద్ద గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. బిగ్ టివి, మదర్ వన్నిని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆర్.సి.యం చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును గ్రామ మాజీ సర్పంచ్ జనసేన పార్టీ నాయకుడు కిరణ్ , ఆర్.సి.యం చర్చి ఫాదర్ ప్రేమ్ కుమార్ ప్రారంభించారు.ఈ శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చింది. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. మదర్ వన్నిని ఆసుపత్రి, బిగ్ టీవీ యాజమాన్యా నికి గ్రామస్తులు ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారపురెడ్డి దుర్గారావు, మద్దిపాటి సత్యనారాయణ, పాలడుగుల లక్ష్మణ్, తమిళ్ భానుచందర్, ఘట్టం రాజు, ఆనందరావు, పౌలు, సూర్యారావు, పాల్గొన్నారు.